ఒడ్డె ఓబన్న పోరాట పటిమను భావితరాలకు తెలియజేయాలి

- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్
- ఓబన్న పోరాట పటిమను పునికిపుచ్చుకోవాలి
- ఒడ్డెరుల సామాజిక ఆర్థికంగా ఎదిగేలా చర్యలు చేపట్టాలి
- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

ఒడ్డె ఓబన్నకు నివాళులర్పిస్తున్న విప్ అడ్లూరి, ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్, జడ్పీ చేర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 11: ఒడ్డె ఓబన్న పోరాట పటిమ గొప్పదని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు ఒడ్డె ఓబన్న 217వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఒడ్డె ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, ఒడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చేందుకు సీఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు. జిల్లా సమగ్రాభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేద్దామని ఈ సందర్భంగా విప్ పిలుపునిచ్చారు.

ఒడ్డెరుల ఆర్థికంగా ఎదగాలి

ఒడ్డెర కులస్తులు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందే కార్యక్రమాలను చేపట్టాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. ఒడ్డెరుల అభివృద్ధికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో అనేక కార్యక్రమాలు నిర్వహించామని, బీసీ బంధు పథకం ద్వారా ఒడ్డెరులు పలు పరికరాలు కొనుగోలు చేసేందుకు ప్రోత్సహించిందన్నారు. బీసీ బంధు పథకాన్ని యాథావిధిగా కొనసాగించాలని కోరారు. ఒడ్డెరుల ఆత్మగౌరవంతో ఉండాలనే ఉద్దేశంతో నాటి సీఎం కేసీఆర్ జగిత్యాల నియోజకవర్గంలోని రంగపేట, అంతర్గాం, ఒడ్డెలింగాపూర్ గ్రామాల్లో ఒడ్డెర కాలనీలను గ్రామ పంచాయతీలుగా మార్చారన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ, బ్రిటిష్ కాలంలో చరిత్ర సృష్టించిన ఓబన్న చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఒడ్డెరులను ఎస్టీ జాబితాల్లో చేర్చాలని ఈ సందర్భంగా ఒడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లెపు మొగిలి, టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ప్రభుత్వ విప్‌కు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత, బీసీ సంక్షేమ శాఖాధికారి సాయిబాబా, ఎస్సీ సంక్షేమాధికారి రాజ్‌కుమార్, జగిత్యాల మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మన్ గోలి శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాండభేరి నరేశ్, ఒడ్డెర, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

జగిత్యాల రూరల్, జనవరి 11: జగిత్యాల పట్టణం, రూరల్, అర్బన్ మండలాల్లో గురువారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. జగిత్యాల రూరల్ మండలంలోని బాలపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పారిపెల్లి రాంరెడ్డి, పట్టణంలోని 12వ వారుకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఉప్పరి రెడ్డి, 15వ వార్డులోని శంకుల పల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త చిత్తారి రమేశ్ తమ్ముడు మహేశ్ వివిధ కారణాలతో మరణించగా వారి కుటుంబాలను పరామర్శించారు. జగిత్యాల అర్బన్ ఎంపీపీ ములాసపు లక్ష్మి అత్తమ్మ రాజమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమాల్లో రూరల్ మండలాధ్యక్షుడు బాల ముకుందం, మున్సిపాల్ చైర్మ న్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ మల్లికార్జున్, ప్ర జాప్రతినిధులు రౌతు గంగాధర్, రెడ్డిరత్న రవి, గంగా రెడ్డి, నాయకులు దామోదర్‌రావు, మహేశ్, సత్తమ్మ, గంగం మహేశ్, గంగాధర్, మహేశ్, గంగారెడ్డి, హరీశ్, శేఖర్, మల్లేశ్, రాకేశ్, రాజు,రాజేందర్, శంకర్,పవన్ ఉన్నారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

జగిత్యాల టౌన్, జనవరి 11: పది ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం డైరీని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంతో పాటు రాష్ట్రంలో జగిత్యాల జిల్లా నెంబర్‌వన్ ఉండేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అమర్నాథ్‌రెడ్డి, ఆనంద్‌రావు, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ హుండీల వితరణ

ధర్మపురి, జనవరి 11: ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామివారి దేవస్థానానికి ధర్మపురి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బ్యాంక్ డీజీఎం శంకర్ హేంబ్రం చేతుల మీదుగా స్టీల్ హుండీలను గురువారం వితరణ చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్ దేవస్థానం పక్షాన స్వామివారి చిత్రపటం, శేషవస్త్రాన్ని డీజీఎంకు అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ చంద్రశేఖర్, జగిత్యాల లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకట్‌రెడ్డి, జిల్లా చీఫ్ మేనేజర్ సరల్ గుప్తా, ధర్మపురి యూనియన్ బ్యాంక్ మేనేజర్ రవితేజ. దేవస్థానం ముఖ్య అర్చకుడు రమణయ్య, అర్చకుడు నంభి నర్సింహమూర్తి, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

బిల్డింగ్ అమ్మబడును

★కరీంనగర్‌లోని కొత్త యాస్పాడ హరిహర రోడ్ నెంబర్.2 గ్రౌండ్ ఫ్లోర్ ఓపెన్ ఫస్ట్ ఫ్లోర్ 2BHK ఉత్తరం ఫేసింగ్. 30 ఫీట్ రోడ్డు. గల బిల్డింగ్ అమ్మబడును. సంప్ర।। సెల్: 9848034203.
NTK-317328

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

పెండింగ్ సమస్యలన్నీ పరిష్కరిస్తా..

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- గుడ్ మార్నింగ్ కోరుట్లలో పాల్గొన్న ఎమ్మెల్యే

కోరుట్లలోని గడి గురుజు కూరగాయల మార్కెట్‌లో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల, జనవరి 11: పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలు పరిష్కరిస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల అన్నారు. గురువారం గుడ్ మార్నింగ్ కోరుట్ల కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో ప్రజలను ఆత్మీయంగా పలుకరించి సమస్యలు తెలుసుకునారు. గడి గురుజు కూరగాయల మార్కెట్‌లో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. కాలనీల్లోని మురుగు కాల్వలు, సీసీ రోడ్లను పరిశీలించారు. దెబ్బతిన్న వాటి స్థానంలో మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. పలువురు కాలనీవాసులు వార్డు సమస్యలపై విన్నవించగా, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి అందించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని సంజయ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికే గుడ్ మార్నింగ్ కోరుట్ల కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, విద్యుత్ ఏఈ శ్యామ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యంతో చదవాలి

మారుతీనగర్, జనవరి 11: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సూచించారు. గురువారం మెట్‌పల్లి ప్రభుత్వ కళాశాలలోని విద్యార్థులకు 30మంది ఉపన్యాసకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పరీక్షల కాలంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేసిన ఉపన్యాసకులకు ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి బొప్పారాతి నారాయణ, కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సన్న హుండీ ఆదాయం రూ.54.21లక్షలు

ధర్మపురి, జనవరి 11: ధర్మపురి లక్ష్మీనర్సింహ స్వామివారి హుండీని గురువారం లెక్కించగా రూ.54,21,314 నగదు సమకూరినట్లు దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు. 2023 అక్టోబర్ 6 నుంచి 2024 జనవరి 11 వరకు మొత్తం 95 రోజులకు సంబంధించిన హుండీలను విప్పి లెక్కించగా నగదుతో పాటు 90 గ్రాముల మిశ్రమ బంగారం, 6కిలోల 200 గ్రాముల వెండి, 31 విదేశీ నోట్లు లభించినట్లు ఈవో వివరించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ చంద్రశేఖర్, రెనొవేషన్ కమిటీ సభ్యులు ఇందారపు రామన్న, గందె పద్మ-శ్రీనివాస్, అక్కనపల్లి సురేందర్, ఇనుగంటి రమ-వెంకటేశ్వరరావు, గునిశెట్టి రవీందర్, దేవస్థానం సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, ఉప ప్రధానార్చకుడు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ఆర్య వైశ్య సత్రం కోశాధికారి జక్కు దేవేందర్, తిరుమల సేవాగ్రూప్ సభ్యులున్నారు.

ఆలయాభివృద్ధికి నిధుల మంజూరు

కథలాపూర్, జనవరి 11: ఊట్‌పెల్లి గ్రామంలోని శ్రీమల్లికార్జున మల్లన్నస్వామి ఆలయాభివృద్ధి కోసం జడ్పీ నిధులు రూ.2 లక్షల మంజూరయ్యాయి. గురువారం నిధుల మంజూరు పత్రాన్ని ఆలయ కమిటీ సభ్యులకు మాజీ మార్కెట్ చైర్మన్ లోక బాపురెడ్డి, జడ్పీటీసీ భూమయ్య అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుండారపు సౌజన్య, గంగాధర్, సర్పంచ్ గజ్జెల స్వామి, ఉపసర్పంచ్ ఏజీబీ గణేశ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్ధినేని నాగేశ్వర్‌రావు, నాయకులు రాచర్ల రవి, ఏజీబీ మహేందర్, కొమిరెడ్డి, దూడ రాజం, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఓడీఎఫ్ ప్లస్‌గా రాయికల్

రాయికల్, జనవరి 11: స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ సర్వేక్షణ్-2023 కార్యక్రమంలో రాయికల్ పట్టణం ఓడీఎఫ్ నుంచి ఓడీఎఫ్ ప్లస్ పట్టణంగా గ్రేడింగ్ సాధించినట్లు మున్సిపల్ కమిషనర్ సంతోష్ కుమార్ తెలిపారు. ఇంటింటా చెత్త సేకరణ, తడి, పొడి చెత్త వేరు చేయడం, నివాస, వ్యాపార ప్రాంతాల్లో పారిశుధ్యం, పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ వంటి అంశాల గురించిన సర్వే ద్వారా ఓడీఎఫ్ ప్లస్ పట్టణంగా మారిందన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్-2023 పోటీల్లో రాయికల్ పట్టణం జోన్లలో 14వ ర్యాంక్ సాధించిందన్నారు. పారిశుధ్య కార్మికులు, సిబ్బంది అంకిత భావం వల్లే ఓడీఎఫ్ ప్లస్ గ్రేడింగ్ వచ్చిందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఓడీఎఫ్ ప్లస్ గ్రేడింగ్ వల్ల పట్టణానికి అదనపు నిధులు సమకూరుతాయని, దీని వల్ల పారిశుధ్యం మరింత మెరుగు పడుతుందన్నారు.

సేవాభావాన్ని చాటుకున్న ఎస్ఐ

కోరుట్ల, జనవరి 11: పట్టణంలోని నంది చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై గుంతలు ఏర్పడి రోడ్డు తీవ్రంగా దెబ్బతిన్నది. వాహనదారులు తరచుగా ప్ర మాదాలకు గురవుతున్నారు. వాహనదారుల ఇబ్బందులు గమనించిన కోరు ట్ల ఎస్ఐ కిరణ్‌కుమార్ తన సేవాభావా న్ని చాటుకున్నారు. గుంతలు పడి ప్ర మాదకరంగా మారిన రోడ్డును దగ్గరుం డి బాగు చేయించారు. కాంక్రీట్, ఇసు క, సిమెంట్ మిశ్రమంతో గుంతలను పూడ్చి వేసి రాకపోకలకు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నారు. పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

సెంట్రల్‌స్కూల్ ఏర్పాటుకు స్థల పరిశీలన

వెల్గటూర్, జనవరి 11: ప్రతి మండలానికో సెంట్రల్ స్కూల్ ఏర్పాటుకు స్తంభంపల్లి శివారు 1090 సర్వే నంబర్‌లో 10 ఎకరాల స్థలాన్ని ఆర్డీవో నర్సింహమూర్తి, తహసీల్దార్‌తో కలిసి పరిశీలించారు. ఇక్కడ ఆర్ఐ దొంత రాజేశ్వరి, తదితరులున్నారు.

వైద్య సేవల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

- అడిషనల్ కలెక్టర్ టీఎస్ దివాకర
- మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్

దవాఖానలో రోగులతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ టీఎస్ దివాకర

జగిత్యాల అర్బన్, జనవరి 11: మాతాశిశు సంరక్షణ కేంద్రంలో విధుల్లో నిర్లక్ష్యం వహించే వైద్యులు, వైద్య సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ టీఎస్ దివాకర హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆయన టీఎస్ దివాకర గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో వైద్య సేవలపై ప్రజావాణిలో పలువురు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో అడిషనల్ కలెక్టర్ దవాఖానలోని పలు విభాగాలను తనిఖీ చేసి సూపరింటెండెంట్ రాములునాయక్, డాక్టర్ అరుణ నుంచి వివరాలు సేకరించారు. కేంద్రానికి వచ్చే గర్భిణులు, బాలింతలకు సరైన రీతిలో వైద్య సేవలు అందించాలని, పేషెంట్లతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, ఫిర్యాదులు పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజా వాణిలో ఫిర్యాదు చేసిన వారితో అడిషనల్ కలెక్టర్ దివాకర మాట్లాడారు.

జీవో 55 రద్దు చేయాలని వ్యవసాయ కళాశాల విద్యార్థుల ధర్నా

జీవో రద్దు చేయాలని నిరసన తెలుపుతున్న విద్యార్థులు

జగిత్యాల టౌన్, జనవరి 11: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయంలోని 100 ఎకరాల భూమిని హైకోర్టుకు కేటాయిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 55ను వెంటనే రద్దు చేయాలని పొలాస వ్యవసాయ కళాశాల విద్యార్థులు బండ్ పాటించడంతోపాటు కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు బెల్లె సతీశ్‌యాదవ్, శివకుమార్, అనిల్, చంద్రశేఖర్, సాయి అశ్రిత్, సాయికృష్ణ, రమ్య, చరిత, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

సొంత గూటికి వార్డు కౌన్సిలర్ దంపతులు

మెట్‌పల్లిలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు సమక్షంలో తిరిగి పార్టీలో చేరిన రహీం

కోరుట్ల, జనవరి 11: వారం రోజుల క్రితం కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్ పరహత్-రహీం దంపతులు తిరిగి సొంత గూటికి చేరారు. గురువారం పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సమక్షంలో 18వ వార్డు కౌన్సిలర్ దంపతులకు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోరుట్లకు చెందిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు మాట్లాడుతూ, ఎవరికీ కూడా పార్టీ మారే ఉద్దేశం లేదని, మేమందరం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ నాయకత్వంలో పనిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కోరుట్ల పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, కోరుట్ల మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, నాయకులు ఫహీం, సజ్జు, బాబా, జిందం లక్ష్మీనారాయణ, బద్ది మురళి, సనావొద్దీన్, మోసిన్, తలహా తదితరులు పాల్గొన్నారు.

కొడిమ్యాల: మానేర్ స్కూల్‌లో సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు

పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని మానస ఎక్స్‌లెన్స్, కోరుట్ల పట్టణంలోని నవజ్యోతి హైస్కూల్, రాయికల్ పట్టణంలోని ప్రగతి, వెల్గటూర్ మండలం రాజారాంపల్లి అక్షర హైస్కూల్, కొడిమ్యాల మండలం పూడూర్‌లోని మానేర్ హైస్కూల్‌లో రంగవల్లుల పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. బోగి మంటలు కాగారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

- జగిత్యాల నెట్ వర్క్, జనవరి 11

వెల్గటూర్: రాజారాంపల్లి అక్షర హైస్కూల్‌లో వేషధారణలో విద్యార్థులు

గోడ కూలి అడ్డా కూలీ మృతి

కోరుట్ల, జనవరి 11: పట్టణంలోని టీచర్స్ క్లబ్ రోడ్డులో గురువారం ఓ ఇంటి నిర్మాణ పనుల్లో ప్రమాదశాత్తు గోడ కూలిన ఘటనలో గుర్తు తెలియని అడ్డకూలీ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక టీచర్స్ క్లబ్ రోడ్డులో ఉన్న ఓ ప్రైవేట్ పాఠశాలకు చెందిన భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అడ్డమీది కూలీగా పని చేస్తున్న గుర్తు తెలియని వ్యక్తి పని కోసం వచ్చాడు. పాత గోడను తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు గోడ మీద పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన తోటి కార్మికులు క్షతగాత్రుడిని ప్రభుత్వ ఏరియా దవాఖానకు తరలిస్తుండగా మృతిచెందాడు. కాగా మృతుడికి సంబంధించిన ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదని, వివరాలు తెలిస్తే ఎస్ఐకి 8712656 790 సెల్ నంబర్‌లో సమాచారం అందించాలని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని ప్రభుత్వ దవాఖానలో భద్ర పరిచినట్లు, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

రోడ్ల విస్తరణకు రూ.50 కోట్ల నిధులు కేటాయించండి

జగిత్యాల, జనవరి 11: జగిత్యాల నియోజకవర్గంలోని రోడ్లను డబుల్ రోడ్లుగా విస్తరించేందుకు రు.50 కోట్ల నిధులు కేటాయించాలని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్‌రెడ్డి లేఖ రాశారు. జగిత్యాలలో సింగిల్ లేన్ రోడ్లను డబుల్ రోడ్లుగా విస్తరించాలని కోరారు. జగిత్యాలలోని జాతీయ రహదారి 63తో అనుసంధానంగా ఉన్న రోడ్ల అభివృద్ధికి 2024-2025 కేంద్ర రోడ్ల మౌలిక వసతుల నిధులు నుంచి కేటాయించేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ రహదారి 63కు అనుసంధాన రోడ్లు పొలాస నుంచి ధర్మారం, ఆలూరు పంచాయతీ రోడ్డు, లక్ష్మీదేవి పల్లి, జాతీయ రహదారి ఉప్పు మడుగు నుంచి ద్యావన్ పల్లి వరకు రోడ్ల విస్తరణకు రూ.50 కోట్ల నిధులు కేటాయించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కోరారు.

వ్యాపారులు లైసెన్స్‌లు రెన్యువల్ చేసుకోవాలి

దుకాణాదారుడి లైసెన్స్‌ను పరిశీలిస్తున్న అధికారులు

కోరుట్ల, జనవరి 11: పట్టణంలో వర్తక, వ్యాపార వాణిజ్యసముదాయాల యజమానులు తమ దుకాణాలకు సంబంధించి 2023-2024 ఆర్థిక సంవత్సరానికి ట్రేడ్ లైసెన్స్‌లను రెన్యువల్ చేయించుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ అన్నారు. పట్టణంలో గురువారం మున్సిపల్ అధికారు లు పలు వ్యాపార సంస్థల్లో ట్రేడ్ లైసెన్స్‌ల ను పరిశీలించారు. కొత్తగా దుకాణాలు ఏర్పాటు చేసుకున్న వ్యాపారులు నూతనంగా ట్రేడ్ లైసెన్స్ కోసం మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ట్రేడ్ లైసెన్స్ లేకపోతే చట్టపరమైన చర్యలతోపాటు జరిమానాలు విధిస్తామన్నారు. స్థానికంగా ఉన్న హాస్పిటళ్లు, హోటళ్లు, కొబ్బరి బొండాల దుకాణాలు, రెస్టారెంట్, చికెన్ సెంటర్ నిర్వాహకులు యూసర్ చార్జీలను పురపాలక సంఘం కార్యాలయంలో చెల్లించి రసీదు పొందాలని పేర్కొన్నారు. ఇక్కడ మున్సిపల్ అధికారులు గ జానంద్, ప్రవీణ్, రమేశ్ తదితరులున్నారు.

చైనా మాంజా వినియోగిస్తే చర్యలు తప్పవు

- ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 11: ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను వినియోగిస్తే చర్యలు తప్పవని ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంక్రాంతి పండుగకు గాలిపటాలతోపా టు పక్షులను ఎగరనిద్దామని, చైనా మాంజాతో తలెత్తే అనర్థాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గాలిపటా లు ఎగరడం కోసం వినియోగించే గాం జా పూత పూసిన నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మను షులకు హాని చేస్తాయని, జాతీయ హరి త ట్రైబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించామని చెప్పారు. చైనా మాం జాను నిల్వ చేసినా, రవాణా చేసినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కుర్చీలో కూర్చొని ఒక్కసారిగా కుప్పకూలి

- కొడిమ్యాల వీఆర్వే ఆకస్మిక మృతి

కొడిమ్యాల, జనవరి 11: విధుల్లో భాగంగా ఉదయాన్నే తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లిన ఓ వీఆర్వే, కుర్చీలో కూర్చొని ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందిన ఘటన జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. కొడిమ్యాలకు చెందిన గుమ్మడి ధర్మపురి (68) మొదట్లో గ్రామ సుంకరిగా పనిచేశాడు. తర్వాత వీఆర్వేగా (68) తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వేగా పనిచేస్తున్నాడు. అయితే గురువారం ఉదయం ఎప్పటిలాగే ఆఫీసుకు వెళ్లాడు. కుర్చీలో కూర్చున్నాడు. ఆ కొద్దిసేపటికే కుప్పకూలాడు. వెంటనే దవాఖానకు తీసుకెళ్లగా, అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. కాగా, గుండెపోటుతో మృతిచెందాడా..? మరో కారణంతో చనిపోయాడా.. పోస్టుమార్టం అనంతరం తేలనుండగా, ధర్మపురికి భార్య, నలుగురు కొడుకులు ఉన్నారు. అంత్యక్రియల కోసం ప్రభుత్వం నుంచి తక్షణ సాయంగా రూ.10 వేల ఆర్థిక సాయం చేసినట్లు తహసీల్దార్ తెలిపారు.

ఆదర్శ విద్యార్థుల ప్రతిభ

గొల్లపల్లి, జనవరి 11: ఆదర్శ పాఠశాల విద్యార్థులు ముగ్గురు ఆర్ట్ కాంపిటేషన్‌లో వివిధ విభాగాల్లో జాతీయ స్థాయిలో ప్రతిభ చూపారు. పాఠశాలకు చెందిన క్యాస వైశ్విక, ముత్యాల మణిచందన్, జాస్వ బేగం ప్రతిభ చూపగా వారిని గురువారం పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, గైడ్ టీచర్ జీవీ రమణ, వైస్ ప్రిన్సిపాల్ నగేశ్ అభినందించారు.

ఇరు వర్గాలపై కేసు

మెట్‌పల్లిరూరల్, జనవరి 11: కొండ్రికర్లలో బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల మధ్య నెలకొన్న సీసీ రోడ్డు వివాదం గొడవకు దారితీసింది. కొన్ని నెలల క్రితం గ్రా మంలోని కుంట చిన్నరాజం ఇంటి నుంచి మల్లన్న గుడి వరకు రూ. 10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మించారు.